క్లుప్తంగా

నిత్యాన్నదానానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం నిత్య అన్నదాన పథకానికి కడపకు చెందిన మంగళవారం రవీంద్రనాథ్‌రెడ్డి తన తల్లిదండ్రులు పేరున రూ.20,116 విరాళంగా అందజేశారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులను కలసి స్వీకరించి ఈమేరకు విరాళం అందజేశారు. దాతకు శ్రీస్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. వేదపండితులు ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

21న పీఓ, ఏపీఓలకు శిక్షణ

సత్యవేడు: ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈనెల 21వ తేదీన పీఓలు, ఏపీఓలకు పుత్తూరు సిద్ధార్థ ఇంజినీరింగ్‌కళాశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి నరసింహులు తెలిపారు. గురువారం ఉదయం 400 మందికి, మధ్యాహ్నం 400 శిక్షణ ఉంటుందన్నారు. డ్యూటీ ఆర్డర్ ఉన్న సిబ్బంది కచ్చితంగా హాజరు కావాలని కోరారు.

జగన్నాథానికి ఆహ్వానం



జగన్నాథం

బుచ్చినాయుడుకండ్రిగ: తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో ఈ 24 వ తేదీన జరగనున్న జానపద స్వరగానంకు కల్లివెట్టు జెడ్పీ ఉపాధ్యాయులు పోలూరు జగన్నాథంకు ఆహ్వానం అందినట్లు హెచ్‌ఎం రూపేష్‌కుమార్ మంగళవారం తెలిపారు. శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జరుగనున్న ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖ జానపద కళాకారులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



కాలిన వస్తు సామగ్రి

రేణిగుంట: స్థానిక వేణుగోపాలపురం శివకుమార్‌నగర్‌లో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ ఇల్లు దగ్ధమైంది. శివకుమార్ నగర్‌లో లత కుటుంబం రేకుల ఇంట్లో నివాసం ఉంటోంది. మంగళవారం వీరు కూలి పనులకు వెళ్లగా, మధ్యాహ్నం ఇంట్లో నుంచి మంటలు వ్యాపించాయి. పొగ రావడాన్ని స్థానికులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇంట్లోని వస్తు సామగ్రి, బంగారు ఆభరణాలు, రూ.లక్ష నగదు, బీరువాలోని దుస్తులు అగ్నికి ఆహుతయ్యాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ నగేషం, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, వైస్‌ఎంపీపీ సుజాత ప్రమాద విషయాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డికి తెలియజేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

రైల్వే పెన్షనర్లకు నాణ్యమైన వైద్యసేవలు



నిషాంత్‌ను సన్మానిస్తున్న పెన్షనర్లు

రేణిగుంట: రైల్వే పెన్షనర్ కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని రేణిగుంట బ్రాంచ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హసన్ సాహెబ్ కోరారు. రేణిగుంట సీఆర్‌ఎస్ సబ్ డివిజనల్ రైల్వే ఆస్పత్రి ఇన్‌చార్జిగా నియమితులైన ఆర్.నరసింహ నిశాంత్‌ను పెన్షనర్ల సంఘ ప్రతినిధులు మంగళవారం రైల్వే ఆస్పత్రిలో కలసి సన్మానించారు. పెన్షనర్ కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ జయంత్‌కుమార్, కోదండరామయ్య, రవీంద్రబాబు, రాజేంద్రన్, మునీర్‌బాషా, జ్ఞానశేఖర్, తిమ్మారెడ్డి, షరీఫ్ పాల్గొన్నారు.

పుస్తక పరిచయ సభ రేపు

తిరుపతి కల్చరల్: కొమ్మవరపు విల్సన్ రావు రచించిన కవితా సంపుటి నాగలి కూడా ఆయుధమే పుస్తకం పరిచయ సభ గురువారం సాయంత్రం 4.30 గంటలకు యూత్‌హాస్టల్లో నిర్వహిస్తున్నట్లు ఈతరం కవితా వేదిక అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. ముఖ్య అతిథిగా శ్వేత డైరెక్టర్ భూమన్, విశిష్టత అతిథిగా శ్రీపద్మావతీ మహిళా వర్సిటీ తెలుగు శాఖాధిపతి డాక్టర్ వై.సుభాషిణి హాజరవుతారని పేర్కొన్నారు.

ప్రజలంతా జగనన్న వెంటే..

ఏర్పేడు: ఏగ్రామానికి వెళ్లినా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలతో తామంతా ఆనందంగా ఉన్నామని, రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీకి ఓటు వేసి తమ రుణం తీర్చుకుంటామని ప్రజలు చెబుతున్నారని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ పవిత్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఏర్పేడు మండలం గుండ్ల కండ్రిగ పంచాయతీలోని గుండ్లకండ్రిగ, అరుంధతివాడ, దళితవాడలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు పోలింగ్ రోజుకోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రజలు చెప్పడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గడపకు జగనన్న సంక్షేమ పథకాల లబ్ధి అందిందని తెలిపారు. అవ్వాతాతలకు ఒకోటో తేదీనే ఇంటికే వచ్చి వలంటీర్లు పింఛన్ అందజేస్తున్నారని పేర్కొన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో పల్లెముంగిటకే పాలన వచ్చిందని తెలిపారు. ఎలాంటి సేవలు కావాలన్నా తమ గ్రామంలోనే ప్రజలు పొందుతున్నారన్నారు. ప్రచారంలో భాగంగా ఆమె అడుగుపెట్టిన ప్రతి గ్రామంలో ప్రజలు ఆతీమ్య స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ కిషోర్‌రెడ్డి, అధ్యక్షుడు రమణయ్య యాదవ్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు యాదవ్, జనార్దన్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ బత్తిశెట్టి, సింగిల్ విండో చైర్మన్ జనార్దన్‌యాదవ్, సర్పంచ్ జయముని, ఎంపీటీసీ సభ్యురాలు రాధ, గుండయ్య, రాజ, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.



పవిత్రారెడ్డికి స్వాగతం పలుకుతున్న పార్టీశ్రేణులు, గ్రామ ప్రజలు



ఇంటింటి ప్రచారంలో పవిత్రారెడ్డి

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

వరదయ్యపాళెం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. మంగళవారం శ్రీసిటీ పరిధిలోని చెరివి, మాదనపాళెం గ్రామాల్లో బీఎస్‌ఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఉంటుందని ప్రజలకు భరోసా ఇచ్చేందుకు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. సీఐ భాస్కర్‌రావు, ఎస్‌ఐలు గౌస్‌పీర్, శ్రీకాంత్,సిబ్బంది పాల్గొన్నారు.



మాదనపాళెంలో బీఎస్‌ఎఫ్, పోలీసుల కవాతు

నియమావళిపై అవగాహన కల్పించాలి





బుచ్చినాయుడుకండ్రిగ : మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రతాప్‌రెడ్డి, రేణిగుంట: సూచనలిస్తున్న ఎంపీడీఓ

బుచ్చినాయుడుకండ్రిగ : సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం వద్దని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు పాటించేలా చూడాలని ఎంపీడీఓ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బందితో ఎన్నికల కోడ్ అమలుపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల కోడ్‌పై గ్రామస్తులకు, రాజకీయ నాయకులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ భవనాలపై పోస్టర్లను అంటించకూడదని, ఆలయాలు, ప్రార్థనా మందిరాల వద్ద బహిరంగసభలు నిర్వహించకుండా చూడాలని తెలిపారు. అధికారుల అనుమతితోనే సభలు, సమావేశాలు నిర్వహించాలన్నారు. రాజకీయపార్టీల ఫ్లెక్సీలను పార్టీల నాయకులు తొలగించాలని, లేకుంటే అధికారులు తొలగిస్తారన్నారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈఓపీఆర్‌డీ రాజశేఖర్ పాల్గొన్నారు.

నియమావళి అతిక్రమిస్తే తక్షణ చర్యలు

రేణిగుంట: సచివాలయ సిబ్బంది ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే తక్షణ చర్యలుంటాయని తొట్టంబేడు ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ ఆదేశించారు. తొట్టంబేడు మండలం సాంబయ్యపాలెం సచివాలయాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. సచివాలయ పరిధిలో వివిధ రాజకీయ పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లను తొలగించాలని, ఇప్పటికే తీసివేసిన వాటిని మళ్లీ తిరిగి ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఎవ్వరూ ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనడం, రాజకీయ సమావేశాలకు వెళ్లడం, రాజకీయ నాయకులను కలవడం నిషేధమన్నారు. ఈవోపీఆర్‌డీ తరుణాక్షరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జ్ఞానప్రకాష్

గ్రంథాలయాలు ఆధునిక విజ్ఞాన భాండాగారాలు

తిరుపతి సిటీ: పౌర గ్రంథాలయాలు ఆధునిక విజ్ఞాన భాండాగారాలని జాతీయ సంస్కృత వర్సిటీ వీసీ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం ఎస్వీయూ సెనేట్ హాల్‌లో భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ, జాతీయ గ్రంథాలయ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రంథాలయ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన 43వ సామర్థ్య నిర్మాణ శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆధునిక సాధనాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ప్రభుత్వం లైబ్రరీలను అప్‌గ్రేడ్ చేసి పౌరులకు అందుబాటులో ఉంచిందన్నారు. అనంతరం గ్రంథాలయాల డైరెక్టర్ జనరల్, అదనపు మిషన్ డైరెక్టర్ బీవీ శర్మ మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ మిషన్-2014లో జాతీయ నాలెడ్జ్ కమిషన్ సిఫారసు మేరకు మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించారన్నారు. నేషనల్ లైబ్రరీ మిషన్ ద్వారా మోడల్ లైబ్రరీలు, పబ్లిక్ లైబ్రరీలు అత్యాధునిక సదుపాయాలతో పాఠకుల కోసం ఏర్పాటు చేశారన్నారు. అనంతరం వీసీని అతిథులు, నిర్వాహకులు జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ రిజిస్ట్రార్ ఓ.మహ్మద్ హుస్సేన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ దీపంజన్ చటర్జీ, లైబ్రేరియన్ ప్రొఫెసర్ సురేంద్రబాబు, ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి 60 మంది గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వీసీ కృష్ణమూర్తిని సత్కరిస్తున్న అతిథులు

దివ్యాంగులకు కృత్రిమ చేతులు

గూడూరురూరల్: చేతులు లేని దివ్యాంగులకు కృత్రిమ చేతులను అమర్చేందుకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ మయూరి శ్యామ్ యాదవ్ మంగళవారం తెలిపారు. పట్టణంలోని రోటరీ క్లబ్ భవనంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గూడూరు, పరిసర ప్రాంతాల్లోని చేతులు లేని వారి కోసం రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మే 19 నుంచి 26 వరకు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తామని, అందులో ఉచితంగా చేతులను అమర్చే కార్యక్రమానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఇందులో చేతులు కోల్పోయిన, పుట్టుకతో చేతులు లేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు పేర్ల నమోదుకు 7207403150 సెల్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

టెన్త్ పరీక్షలకు 11మంది గైర్హాజరు

సత్యవేడు: పదోతరగతి రెండో రోజు పరీక్షకు 11 మంది గైర్హాజరయ్యారు. బాలికల గురుకుల పాఠశాలలో ఇద్దరు, బాలుర గురుకుల పాఠశాలలో ఇద్దరు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడుగురు గైర్హాజరయ్యారని విద్యాశాఖాధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాలను స్పెషల్ స్క్వాడ్, తహసీల్దారు బృందం తనిఖీ చేశాయి. పోలీసులు గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు.

ట్రస్టు బోర్డు సభ్యుడికి సత్కారం



మల్లికార్జునరెడ్డిని సత్కరిస్తున్న పార్టీ శ్రేణులు

వరదయ్యపాళెం: శ్రీకాళహస్తీశ్వరాలయ పాలక మండలి సభ్యుడిగా రెండోసారి నియమితులైన మండలంలోని సిద్ధాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డిని పార్టీ నాయకులు సన్మానించారు. ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, పార్టీ నేతలు ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం



సభ్యులకు సూచనలిస్తున్న డీపీఎం మాధవి

దక్కిలి: మహిళా సంఘాలతో ప్రకృతి వ్యవసాయం సాగు చేసేందుకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందజేస్తోందని తిరుపతి ఐబీ డీపీఎం మాధవి తెలిపారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయం సాగుపై సంఘబంధ అధ్యక్షుడు, వీఓఏలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ సంఘాల్లో ఉన్న రైతు ఉత్పత్తిదారులు సంఘం సభ్యులకు అవసరమైన శిక్షణ ఇస్తామన్నారు. రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని సూచించారు. ఏరియా కోఆర్డినేటర్ ఆదినారాయణ, సీసీలు రమేష్, వెంకటేశ్వర్లు, సునీల, రాజేశ్వరి, ప్రకృతి వ్యవసాయంఎంటీ సుహర్షలత పాల్గొన్నారు.

కండలేరులో 8.652 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం 8.652 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 500 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 20, హైలెవల్ కాలువకు 115, లోలెవల్ కాలువకు 10 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలి

–డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్

దక్కిలి: ఉపాధి పనుల్లో నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. మార్లగుంట గ్రామంలో జరుగుతున్న మినీ అమృత్ సరోవర్ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పీడీ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో జాబ్‌కార్డు కలిగిన ప్రతిఒక్కరికీ 100 రోజులు పని దినాలు మార్చి నెలఖరులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు మండల వ్యాప్తంగా 1,850 కూలీలు తగ్గకుండా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం కూలీల మస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ, ఈసీ దామోదర్‌రాజు, టెక్నికల్ అసిస్టెంట్‌లు షఫీ, గిరి, సరిత, బీఎఫ్‌టీ శివయ్య పాల్గొన్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా నిర్వహించాలి

బాలాయపల్లి (దక్కిలి): ఉపాధి పనులు పారదర్శకంగా నిర్వహించాలని పీడీ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. వెంగమాంబపురంలో ఉపాధి హామీ కింద జరుగుతున్న నీటి కుంట పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఏపీఓ మృత్యుంజయరావు, ఈసీ కరుణాకర్‌రెడ్డి, టీఏలు మస్తానమ్మ, శ్రీనివాసులు, వెంకటయ్య, కిరణ్, రమేష్ పాల్గొన్నారు.



ఉపాధి పనులను పరిశీలిస్తున్న పీడీ శ్రీనివాస ప్రసాద్

ప్రజల గుండెల్లో జగనన్న చెరగని ముద్ర



కంచెనపల్లెలో వైఎస్సార్ సీపీ బైక్ ర్యాలీ

రేణిగుంట: మేనిఫెస్టోలోని హామీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి స్థాయిలో నెరవేర్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి తెలిపారు. మంగళవారం తొట్టంబేడు మండలం కంచనపల్లెలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ప్రతి గడపలో ఆత్మీయంగా పలకరిస్తూ అభిమానాన్ని పంచారు. ఆమె మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను జగనన్న అందించారని తెలిపారు. ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించే పార్టీ వైఎస్సార్‌సీపీ మాత్రమేనని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఐదేళ్లుగా అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారని తెలిపారు. 30 ఏళ్లు శ్రీకాళహస్తిని ఏలిన బొజ్జల కుటుంబం అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. అప్పటి పాలన, నేటి పాలనను ప్రజలు భేరీజు వేసుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఏ మండలానికి వెళ్లినా అభివృద్ధి కళ్లకు కనిపిస్తోందని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు మధుసూదన్‌రెడ్డి తోడుగా ఉంటూ రూ.కోట్ల సొంత నిధులతో అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బియ్యపు మధుసూదన్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యే అయ్యేలా ఆశీర్వదించాలని కోరారు. తొలుత గ్రామంలో వైఎస్సార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నాయకులు ఉన్నం వాసు నాయుడు, ఉన్నం నిర్మలమ్మ, కత్తి నాగరాజు, గెరటారెడ్డి, మణినాయుడు, ప్రతాప్ ,రంగయ్య, గురవయ్య, సుధాకర్, కిరణ్, కన్నలి భాస్కర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, కోవి చంద్రయ్యానాయుడు, వెంకీ, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, గంగాధరం, శంకరయ్య, మణి, గురవారెడ్డి, సునీత, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న శ్రీవాణిరెడ్డి

పంగుణోత్తర ఉత్సవాలు ప్రారంభం

- రోజూ అమ్మవారికి అభిషేకం, ఊంజల్‌సేవ
- చివరి రోజు అమ్మవారి సన్నిధిలో ఏకాంతసేవ

నారాయణవనం: టీటీడీ అనుబంధంలోని ప్రసిద్ధ శ్రీపద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏడు రోజుల పంగుణోత్తర ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. రోజూ ఉదయం అమ్మవారికి ప్రత్యేక సర్కారు అభిషేకం, సాయంత్రం ఊంజల్‌సేవ జరుగుతాయని ఆలయ అధికారి నాగరాజు, ప్రధాన అర్చకులు శ్రీధరభట్టాచార్యులు తెలిపారు. అలాగే ప్రతి రోజూ శ్రీభోగశ్రీనివాసమూర్తికి ఏకాంతంగా శయనసేవను నిర్వహిస్తారు. ఉత్సవాల్లో చివరి రోజైన 25వ తేదీ రాత్రి అమ్మవారితో కలిసి స్వామికి శ్రీపద్మావతీ అమ్మవారి సన్నిధిలో ఏకాంతసేవ, మరుసటిరోజు మంగళవారం ఉదయం సుప్రభాతసేవ నిర్వహిస్తామని వారు తెలిపారు. అమృతం కోసం పాలకడలిని దేవదానవులు చిలకగా తమిళ పంగుణి నెల ఉత్తరా నక్షత్రం రోజున ఉద్భవించిన లక్ష్మీదేవిని మహావిష్ణువు వివాహమాడినట్లు ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. శ్రీపద్మావతీ అమ్మవారిని కల్యాణ వేంకకటేశ్వరుడు వివాహమాడిన క్షేత్రమైన నారాయణవనంలో ఏటా తమిళ పంగుణి నెల ఉత్తరా నక్షత్రానికి ఆరు రోజుల నుంచి ఉత్సవాలను నిర్వహిస్తారు. తొలిరోజు మంగళవారం సుప్రభాతసేవతో నిత్య పూజాకైంకర్యాలను అర్చకులు పూర్తి చేశారు. గంట, నైవేద్యం అనంతరం శ్రీపద్మావతీ అమ్మవారికి సర్కారు అభిషేకాన్ని నిర్వహించారు. సాయంత్రం కైంకర్యాలను పూర్తి చేసిన అర్చకులు పద్మావతీ అమ్మవారిని పట్టుపీతాంబరాలు, స్వర్ణాభరణాలను, సుగంధభరిత పుష్పమాలికలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిష్టింప చేశారు. ఆలయ అంతర ప్రాకారంలో ఊరేగిన అమ్మవారు ఊంజల్ మండపంలో ఊయలలో కొలువుదీరి ఉయ్యాల సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ఊంజల్‌సేవలో అమ్మవారు

ఈ క్రాప్ ధ్రువీకరణ పత్రాల పంపిణీ

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో 3,218 మందికి ఈ క్రాప్ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి భారతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడు తూ మండలంలోని 28 పంచాయతీల్లో 3,218 మంది రైతులు సాగు చేసిన పంటల ఈ-క్రాప్ బుకింగ్ పూర్తి అయిందన్నారు. మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్ నమోదు నమోదుపై సామాజిక తనిఖీ గ్రామసభలను నిర్వహించి, ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్‌తో వైఎస్సార్ ఉచిత పంటల భీమా, సున్నా వడ్డీ, పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంట నష్ట పరిహారం, మద్దతు ధర్‌పై పంటల కొనుగోలు వంటి ప్రభుత్వ పథకాలకు అర్హులు అవుతారన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



కుక్కంబాకంలో ఈ క్రాప్ ధ్రువీకరణ పత్రాలతో రైతులు

మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం



మాట్లాడుతున్న నాయుడు దయాకర్‌రెడ్డి

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం మండలంలో ఈనెల 22న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం వరదయ్యపాళెంలోని కేబీజీ కల్యాణ మండపంలో పార్టీ మండల శ్రేణులు సమావేశమయ్యారు. శుక్రవారం సాయంత్రం వరదయ్యపాళెంలోని బస్టాండ్ ఆవరణలో జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛందంగా ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించారు. సభను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని దయాకర్‌రెడ్డి కోరారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, మండల యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, వక్ఫ్ బోర్డు జిల్లా కార్యదర్శి, డైరెక్టర్లు లతీఫ్, అబ్దుల్, మండల ప్రచార కమిటీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఉజ్వల్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు రమణయ్య, దుడ్డు వేణు, శిబిచక్రవర్తి, పృథ్వీ రవి, నరేంద్ర, భూషణం, శివా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

వెంకటగిరిరూరల్: రైతులు నిమ్మ సాగులో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధానశాస్త్రవేత్త డాక్టర్ బి.గోవిందరాజులు పేర్కొన్నారు. స్థానిక కృషివిజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిమ్మ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటల సాగులో మెలకువలు పాటించాలని సూచించారు. డాక్టర్ వైఎస్సార్ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు కరుణశ్రీ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్ తిరుపాల్, విజయశ్రీ, నాగార్జునరెడ్డి, డాక్టర్ రాజీవన, రైతులు, ఉద్యానవన విద్యార్థులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు